# * జీవితం! *

*  యం. యస్. చలం  *

●

చచ్చిపోయింది. సుబ్బారావు భార్య చచ్చిపోయింది. సృష్టికర్త తన యావచ్ఛక్తినీ వినియోగించి పోతపోసిన బంగారు విగ్రహం శ్మశానంలో భగ భగ మండే మంటలో మాడి మసిఅయి గాలిలో కలిసిపోయింది.

సుబ్బారావు దుర్భరమైన దుఃఖసముద్రంలో పడిపోయాడు. తనకు కలిగిన సతీవియోగాన్ని తలచుకుని బావురుమని యేడ్చాడు. విచారమంటే ఏమిటో తెలియని సుబ్బారావుకు ఒక్కసారి దుర్భర విషాదం మీదపట్టంతో, అతని గుండెలు చితికిపోయాయి. ఆ పగిలిన గుండెల్లోంచి రక్తం కన్నీళ్ల రూపాన కాల్వకట్టింది!

అతని దుఃఖాన్ని అర్థంచేసుకొన్న స్త్రీలు "ఏ భర్తకూడా భార్యను యింత ప్రేమించడు" అన్నారు. 'అతి సర్వత్రవర్జయేత్' అన్న సూత్రం ప్రకారం "యింత గాఢమైన ప్రేమవుండబట్టే యీ కష్టం" అన్నారు మరి కొందరు. "మంచివాళ్లకు ఆయువు తక్కువ!" అన్నారు యింకొందరు. "అంత సౌందర్యం భూదేవి భరించవద్దూ?" అన్నారు సౌందర్యోపాసకులు. ఇలా ఎవరికితోచినట్లు వాళ్లు సానుభూతి తెలిపారు.

పాపం సుబ్బారావు చాలా మారిపోయాడు. అన్నంతినాలనీ, బట్టలు విడవాలనీ, అతనికి గుర్తు లేకుండాపోయింది. నిద్రలేకుండా అర్ధరాత్రివరకూ వీధులంట తిరుగుతాడు. శరీరం శుష్కించి తెల్లగా పాలిపోయింది. కళ్లు లోతుకుపోయాయి. దవళ్లు సొట్టలుపడ్డాయి. చూచేవాళ్లందరికీ జాలిపడదగ్గ మనిషిగా తయారయ్యాడు.

ఏమయితేనేం—సతీ పతులమధ్య వుండవలసిన గాఢమైన ప్రేమకు ఏలాటి స్వరూపం వుండాలో సుబ్బారావువల్ల లోకం తెలుసుకుంది.

కొద్దిరోజుల్లోనే సుబ్బారావుకు పిల్లనిస్తామంటూ సంబంధాలు వచ్చినై. ఆ వచ్చినవాళ్లు "చనిపోయిన పిల్లకంటే మా పిల్ల ఎంతమాత్రం తీసికట్టు కాద" న్నారు. ఒక్కసారి పిల్లను చూసి మీ అభిప్రాయం చెప్పమన్నారు. మీకు రావటం కష్టమైతే, పిల్లను తీసుకొచ్చి చూపటం మన ఆచార విరుద్ధం కనుక ఫోటో తెచ్చి చూపుతామన్నారు.

మళ్లీ పెళ్లిచేసి కాళీ అయిన స్థానంలో యింకొకరిని నిలుపటంవల్ల పుత్రునికి దుఃఖోపశాంతి కలుగుతుందని భావించిన సుబ్బారావు తండ్రి "నీ అభిప్రాయమేమిటిరా అబ్బాయ్?" అన్నాడు "వద్దు వద్దు" అన్నాడు సుబ్బారావు. "ఎంతకాలం వుంటావురా? నీ పిచ్చిగాని..." అన్నాడు గంభీరంగా.

అవునుమరి— భార్యను ప్రేమించటంలో నిన్ను మించినవాడు లేడనిపించుకున్న సుబ్బారావు, తన కష్టానికి ఎందరెందరితోనూ సానుభూతి చూపించున్న సుబ్బారావు మళ్లీ పెళ్లిచేసుకుని వాళ్ల దృష్టిలో చులకనవుతాడా? "పూవులమ్మినచోట కట్టెలమ్మటం వంటిది గాదూ?"

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులలో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథముచూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12, అరుణాచల మొదలివీధి, 18, బీటు, మద్రాసు.

ఎవరైనా మిత్రులు అతన్ని పరామర్శ చేయటానికి వచ్చేవాళ్లు. వాళ్లను ప్రక్కన కూర్చోబెట్టుకుని గోడనున్న భార్య ఫోటోవేపు దృష్టిసారించి కళ్లనీరు పెట్టుకొనేవాడు. ఆ వచ్చినవాళ్లు వీడీవిచారంతో మంచంపట్టి మరణించడానికి ఎంతోకాలం పట్టదనుకునేవాళ్లు.

కాలచక్రపు కదలికలో ఆరునెల్లు గడిచినై. ఈ నాటికి సుబ్బారావు సాయింతనపు వ్యాహ్యాళికి వూరు బయటకు వెళ్లాడు. కాలువ గట్టుమీద తాటిచెట్టుక్రింద కూర్చొని ప్రకృతి రామణీయకతను తిలకిస్తున్నాడు. చల్లని పిల్లతెమ్మరలు వీస్తున్నై. ఆకాశాన్ని హత్తుకున్న మబ్బులు గాలికి కదలి వివిధ ఆకృతులు ధరిస్తున్నై. రంగురంగుల ఇంద్ర ధనస్సు ఆహ్లాదకరంగావుంది. గతించిన పూర్వచైతన్యం సుబ్బారావులో తొంగిచూసింది.

అతనిదృష్టి ఎదురుగా చెట్టుకొమ్మ మీద కూర్చొని ముక్కుతో గుసగుసలాడుతూ, రెక్కల టపటపలతో సయ్యాటలాడుతున్న పిట్టల జంట వేపు మళ్లింది. ఆ దృశ్యం చూట్టంతో ఒకానొకప్పుడు తను అనుభవించిన రసవత్తర ప్రేమ ఘటాలు జ్ఞప్తికివచ్చినై.

ఆశ్చర్యం—చూస్తుండగానే ఎరుకల కుర్రవాడొకడు చేతనున్న పంగలకర్రతో ఆడపిట్టను కొట్టివేశాడు. సుబ్బారావు గుండెలు గతుక్కుమన్నాయి. తనచరిత్ర తనముందు తిరిగిపోతున్నట్లనిపించింది. అప్పటికప్పుడే మరోపిట్ట వచ్చి దానిచెంత వ్రాలింది. రెండూ గుసగుసలాడినై. ఈ సమయాన పక్షులభాష వచ్చివుంటే ఎంత బావుణ్ణు అనుకున్నాడు. రెండూ తుర్రున ఎగిరిపోయినై.


బుద్ధభగవానుడు మహారాజును నిరసించి రాజనర్తకి అతిథ్యం స్వీకరిస్తాడు!
కారణం? చూడండి—

స్వస్తిక్ ఫిలిం సర్క్యూట్ వారి
"ఆమ్రపాలి"

అత్యుత్తమ నాట్యరీతులను ప్రదర్శించిన
* సబితాదేవి * ప్రేమ్‌అదీబ్ * జగదీశ్ * జీవన్
డైరెక్టరు:
"కాదంబరి"ని సృష్టించిన నందలాల్ జస్వంతలాల్

మార్చి 2 వ తేది మొదలు; —
— రాజమండ్రి శ్రీ కృష్ణాలో



సబితాదేవి

త్వరలో:
బెజవాడ: శ్రీ సరస్వతీ...విశాఖపట్టణం: పూర్ణా
గుంటూరు: శ్రీ సరస్వతీ

చమ్రియా రిలీస్